

# గుడ్ బై

సోమిరెడ్డి జమున




చంద్రగిరి మెట్ల దగ్గర కొచ్చి ఆగి పోయిందామె. ఆ పక్కనే చిన్న క్వార్టర్స్...దాని చుట్టూ అందమైన పూలతోట.'ఎంత ప్రశాంతంగా, ఎంత హాయిగా, ఎంత అద్భుతంగా ఉందిక్కడ!' అనుకుంటూ ఆ వైపు నడిచింది సునీత.

అయిదు నిమిషాలు అక్కడే నిలుచున్న సునీత కదిలింది. వెనక్కు తిరిగి మరలా మెట్ల వైపు నడవబోయింది.

"ఎవరు?"

ఉలిక్కి పడి వెనక్కు తిరిగింది. ఆమె కళ్ళు పెద్దవయ్యాయి.

ఆజానుబాహుడు, తేనె కళ్ళు, రాగి జుట్టు, బాలభానుడు అస్తమించే రంగుతో గ్లాస్గో పంచె కట్టు, లాల్చీలో వింత రూపంతో ఆమె ఎదుట నిలుచున్న యూరోపియన్ యువకుడు.

"ఎవారు కవాలీ?"

తన ఉలికిపాటు నుండి తేరుకుని ఆశ్చర్యపోయింది సునీత.

"మీకు...మీకు తెలుగొచ్చా?"

"వూఁ." ఆమె కళ్ళలోకి చూస్తూ నవ్వాడు.

ఆ నవ్వు...ఆ చూపు చాలా ఆత్మీయంగా అనిపించాయామెకు. సభ్యత మరిచి అతని వైపు తలెత్తి చూసింది. ఆ తేనె కళ్ళు ప్రశ్నార్థకంగా మెరుస్తున్నాయి. అతను నవ్వకపోయినా ఆ ముఖం నవ్వుతూ 'ఎవరు కావాలి?' అని అడుగుతున్నట్లుంది. అతను అలా అడగటంలో అసందర్భమేమీ లేదు. ఆమె అతని క్వార్టర్స్ ఆఖరి మెట్టుమీద ఉంది.

"రండి." వత్తి వత్తి పలికాడు.

చప్పున సునీత కళ్ళు కిందకు వాలిపోయాయి.

"ఈ పరిసరాలు చాలా కామ్‌గా, అందంగా ఉన్నాయి. అందుకని..."

"వెరీ గుడ్. నా పేరూ రాబర్ట్. కుర్చుండి మీరు."

"నా పేరు సునీత." సంకోచంగా చెప్పి ఆ వరండాలో అతను చూపిన కుర్చీలో కూర్చుంది.

చాలా సేపు రాబర్ట్ వచ్చీ రాని తెలుగులో మాట్లాడాక సునీత నోరు విప్పింది.

"మీరు ఏదైనా రీసెర్చ్ వర్క్ మీద ఇండియా వచ్చారా?"

"లేదు" అన్నట్టు తల అడ్డంగా వూపి నవ్వాడు.

మరలా అదే నవ్వు. అద్భుతమైన నవ్వు. మరలా మరలా చూడాలనిపించే నవ్వు.

"లేదూ, సునీతా గరూ! నాకూ మీ ఇండియా అన్నా, మీ సంపరదయం అన్నా చాల చాల ఇష్టం."

రాబర్ట్ 'సునీతగరూ' అని ఆగి ఆగి పిలుస్తుంటే ఆమె పేరే ఆమెకు కొత్తగా అనిపించింది.

"మీరు తెలుగు మాట్లాడుతున్నారు.. ఎంత కాలం నుండి ఇండియాలో ఉన్నారు?"

"రెండు నెల్లు. నేను మీ బాషె మా దేసంలోనె నెర్చ్యాకునాను. అకాడా నాకు తెలుగు ఫ్రెండ్స్ ఉనారు నాకు మీ బాషె అనా, మీ కల్చరు అనా చాల చాల ఇష్టం."

'ఎందు కిష్టం?' అని అడగాలనుకుంది సునీత. కానీ, ఆ కొత్త వ్యక్తి ఎదుట ఒంటరిగా కూర్చుని సంభాషణ పొడిగించడం ఇష్టం లేక లేచి నిలుచుని "వెళ్లొస్తాను" అంది.

అతను పొడవైన రెండు చేతు లెత్తి నవ్వుతూ నమస్తే చెప్పాడు. మన దేశపు పద్ధతులు అతను పూర్తిగా ఇష్టపడుతున్నందుకు చిహ్నంగా అతని నమస్కారం.

• • • •

అలా వచ్చేసిన సునీతకు తన కాటేజికి వెళ్ళాలనిపించ లేదు. ఆమెకు ఇంకొంత సేపు అతనితో మాట్లాడుతూ కూర్చోవాలనుంది. అతని తేనె కళ్ళలోకి చూస్తూ, అతను వచ్చీ రాని తెలుగులో మాట్లాడుతూ ఉంటే వింటూ కూర్చోవాలనుంది.

కానీ అత వెలాటి వాడో తెలియకుండా ఒంటరిగా కూర్చోవడం క్షేమం కాదని వచ్చేసింది. కొద్ది దూరం నడిచి మండపంలో కూర్చుంది.

అక్కడికి చంద్రగిరి మెట్లు కనిపిస్తున్నాయి. మెట్లన్నీ ఎక్కి వచ్చిన వాళ్ళు ఆ మండపంలో అలసటగా కూర్చుంటున్నారు. నిశ్శబ్దంగా ఉన్న ఆ మండపం ఒక నూతన దంపతులు, వాళ్ళ తాలూకు బంధు బలగంతో నిండిపోయింది. ఆ అమ్మాయి చాలా సిగ్గుగా ఒదిగి నిలుచుంది. అతను ఆమెతో మాట్లాడాలని చూస్తున్నాడు. చుట్టూ ఉండే బంధువులను చూసి ఆ ప్రయత్నం మానుకున్నాడు. వాళ్ళ చుట్టూ అంతా గుమిగూడి హాస్యాలాడు తున్నారు. సునీత కుతూహలంగా చూస్తోంది. ఉన్నట్టుండి వెనక వైపు నుండి ఒక మెరుపు మెరిసింది. వెనక్కు తిరిగిన సునీత కళ్ళలోకి మరలా ఒక మెరుపు. వెనక రాబర్ట్ కెమెరా భుజానికి తగిలించు కుంటున్నాడు.

రాబర్ట్ మరలా కనిపించడంతో సునీతకు ఉత్సాహంగా అనిపించింది.

"నేను ఈ కడ కూచోవాచా?"

కూర్చోవచ్చన్నట్లు తలూపింది సునీత.

ఆ చంద్రగిరి మెట్ల మీద కూర్చుంటూ "మీరు కూచోండి" అన్నాడు రాబర్ట్.

అతని కళ్ళలో స్నేహభావం...కాస్త దూరంగా కాళ్ళు ముడుచుకుని కూర్చుంది సునీత.

"మీరు ఈ కడకు దేవుణి చూడంకొసం వచారా?"

"లేదు. మా బాబాయి కూతురు పెళ్ళి. అందు కొచ్చాను."

"పె...ళ్ళి..." అతను ఆరెండక్షరాలను కూడబలుక్కుంటూ పరవశంలో మునిగిపోయినట్టు ఉండిపోయాడు.

ఆమె ఏమీమాట్లాడకుండా అతన్నేచూస్తోంది.

"చూడు, సునీతాగరూ! నాకూ మీ పెండిలి పదతీ అంటే చాల చాల ఇష్టం. మా దేసంలో పెండిలికి విలువాలెదు. లైఫ్ అంతా ఒకారితోనే కలిసీ ఉండడం ఎంత గ్రేట్ విషయం. మీరూ చాల మంచీవాళు."

అతని అభిప్రాయానికి మనసులోనే నవ్వుకుంది సునీత. ఈ దేశంలో అలా జీవితాంతం కలిసి ఉండడానికి కారణం ఏమిటి? ఎవరి మంచితనం? ఆడవాళ్ళు ఎంత రాజీపడుతూ ఉంటే ఈ దేశం ఇంత మంచిపేరు సంపాదించుకుంది అని నిట్టూర్చింది.

"మీ రేదైనా పనిమీద ఇండియా వచ్చారా?" ఈ సారి ఇంగ్లీషులో అడిగింది.

అతని కళ్ళు మెరిశాయి.

"మీరు గ్రాడ్యుయేటా?"

అవు నన్నట్టు తలూపింది సునీత.

"వెరీగుడ్! అయితే మనం స్వేచ్ఛగా మాట్లాడుకోవచ్చు" అని ఇంగ్లీషులో మొదలెట్టాడు.

"నేను ఏ వర్క్ మీద రాలేదు. నా కిష్టమైన ఈ దేశంలో, ఈ సంప్రదాయాల మధ్య కొన్ని రోజులు గడపాలని వచ్చాను."

"మీ దేశం రావాలని మా వాళ్ళంతా ఆత్రత పడుతుంటే మీరు మా దేశం వచ్చారు" అని నవ్వింది సునీత.

"మా దేశంలో ఏముంది? ఒకరి గురించి ఒకరు పట్టించుకోరు. ఎవరి జీవితాలు వాళ్ళవి. తల్లికి, బిడ్డకు కూడా ఎటాచ్‌మెంట్స్ చాలా తక్కువ. ముఖ్యంగా వివాహ వ్యవస్థ చాలా బలహీనంగా ఉంటుంది మా దేశంలో."

సునీత మాట్లాడలేదు. ఆలోచిస్తోంది.

"మీ దేశపు పద్ధతులు నాకు చాలా ఇష్టం. మాలో పెళ్ళి తంతు ఇంత మధురంగా ఉండదు. అదిగో వాళ్ళను చూడండి. హాస్యోక్తుల మధ్య ఎంత సిగ్గుగా నిలబడిపోతున్నారో. అందుకే అందర్నీ ఫోటో తీశాను." మండపంలో ఉన్న పెళ్ళివారిని చూపుతూ అన్నాడు.

సునీత వాళ్ళవైపు చూస్తూ కూర్చుంది.

"మీ రేమనుకోకుంటే నిజం చెప్పేస్తాను."

'ఏమి' టన్నట్టు చూసింది సునీత.

"మీ అందమైన రూపాన్ని కూడా నా కెమెరాలో భద్రపరుచు కున్నాను" అన్నాడు.

"మీకు మా సంప్రదాయాలు ఇష్టం కదా! ఒక పరాయి ఆడపిల్ల అందాన్ని మీ కెమెరాలో భద్రపరుచుకోవడం మా సంప్రదాయం కాదు" అని చిన్నగా నవ్వింది.

"ఈజిట్" అని ఆగి, "కానీ మీ రందంగా ఉండడంమాత్రం ఫాక్ట్" అన్నాడు.

సిగ్గుపడి తలొంచుకుంది.

"అదీ ... అదీ నాకు చాలా ఇష్టం. అలా మీరు సిగ్గుపడుతుంటే — మా దేశంలో లేడీస్ చాలా డాషింగ్‌గా ఉంటారు. అది నా కిష్టం ఉండదు."

'ఆడవాళ్ళు స్వేచ్ఛగా ఉండడం మీకూ ఇష్టం లేదన్న మాట' అని మనసులోనే నిట్టూర్చింది సునీత.

"మిస్ సునీతా! భారతదేశంలో స్త్రీగా జన్మించడం ఎంత అదృష్టం! పెళ్ళికి ముందు తండ్రి, ఆ తర్వాత భర్త, ఆ తర్వాత బిడ్డ ఆమెను రక్షించు కుంటూనే ఉంటారు. మా దేశంలో స్త్రీకి స్వేచ్ఛ జాస్తి...రక్షణ తక్కువ."

"స్వేచ్ఛ ఇవ్వడంలో అనర్థ ముందంటారా?"

"అలా అని కాదు—స్వేచ్ఛలోలేని శాంతి రక్షణలో ఉంటుంది." మరలా నిట్టూర్చింది సునీత.

"మీ దేశంలో స్త్రీ కున్న విలువ మా దేశంలో స్త్రీకి లేదు. మీ దేశంలో స్త్రీ చాలా అదృష్టవంతురాలు." మరలా అన్నాడు రాబర్ట్.

ఈ సారి నిట్టూర్చి వూరుకోలేదు సునీత.

"అలా మీ రెందు కనుకోవాలి? మా ఆచారాల మధ్య, సంప్రదాయాల మధ్య బ్రతికే స్త్రీ తనకు నచ్చిన మార్గంలో నడవడాని కవకాశం లేక విచారిస్తుందని ఎందు కనుకోకూడదు?"

"నో ... నో, మిస్ సునీతా! మా దేశంలోలా ఎవరెలా పోతే ఏం అనుకోకుండా మిమ్మల్ని కాపాడుతూ ఎన్ని హస్తాలు..." అతను చాలా పరవశంగా అంటున్నాడు. ఇద్దరి మధ్య సంభాషణ ఇంగ్లీషులోనే సాగుతోంది.

దూరాన అమ్మ, నాన్న, అన్నా, చెల్లీ అంతా కాంటీన్ వైపు రావడం చూసి ఇక అక్కడ ఉండడం పెద్ద సీన్‌ను క్రియేట్ చేస్తుందని అతని దగ్గర సెలవు తీసుకుని వచ్చేసింది.

● ● ●

ఆ రాత్రంతా ఆమె రాబర్ట్‌తో తనంత ఫ్రీగా ఎలా మాట్లాడగలిగిందా అని ఆశ్చర్యపోతూనే ఉంది ఒక వైపు. మరో వైపు రాబర్ట్ మాటలు, అతని పరవశం ఆమెను వెంటాడుతూనే ఉన్నాయి. రాబర్ట్ ఎంత అందంగా వూహించుకుంటున్నాడు భారతీయ సాంఘిక వ్యవస్థను! తన ప్రమోదువారిన జీవితం గురించి తెలిస్తే, తను భరించే అశాంతి గురించి అతనికి చెప్తే ఏమంటాడు రాబర్ట్?

● ● ●

వెంకటేశ్వరస్వామి నామాలు, శంఖు చక్రం దగ్గరున్న చిన్న గార్డెన్‌లో కూర్చుని తన వాళ్ళంతా వెంకటేశ్వరస్వామి వైభవం, ఆ పూజలు, పునస్కారాలు గురించి చెప్పుకుంటుంటే అందులో ఆసక్తి లేని సునీత వాళ్ళకు కొద్ది దూరంలో కూర్చుని నిరాసక్తంగా వచ్చేపోయేవాళ్ళను చూస్తోంది. ఆమె కళ్ళు వాళ్ళను చూస్తున్నాయేగాని ఆమె మనసంతా శూన్యంగా, తన జీవితం అర్థ రహితంగా అనిపిస్తూ దిగులుగా ఉంది. అలా దిగులుగా ఉన్న ఆమె కళ్ళు హఠాత్తుగా విచ్చుకున్నాయి. ఆమెకు కొద్ది దూరంలో రాబర్ట్ పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ నవ్వుతూ వస్తున్నాడు. సునీత శూన్యమైన మనసు అతన్ని చూడగానే తెలియని ఆనందంతో నిండిపోయింది. పది అడుగుల దూరం నుండే 'సునీతాగారూ!' అనే పిలుపు అతని నోటి నుండి వింటుంటే ఎంతో మధురంగా, ఆప్యాయంగా అనిపించింది. అతనికి

---

**శ్రీ మహా భాగవతం: కొన్ని ప్రచురణలు**

1840— వేదం వేంకటాచలశాస్త్రి
1848— పురాణం హయగ్రీవశాస్త్రి
1865— కరాంపేటి రంగయ్య
1877— పంచాంగం దేవరాజ పెరుమాళ్ళయ్య
1889— నేలటూరి వేంకటసుబ్బాశాస్త్రి
1894— పనప్పాకం అనంతాచార్యులు
1894— కొమాండూరు అనంతాచార్యులు
1905— ఆనందా ముద్రణ
1915— రాయదుర్గం నరసయ్యశాస్త్రి (వావిళ్ళవారు)
1926— వావిళ్ళవారు
1948— వావిళ్ళవారు
1952—వేదము లక్ష్మీనారాయణశాస్త్రి
1954— రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
1964—ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
1964— బులుసు వేంకటరమణయ్య
1962—1970— కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితులు

జవాబుగా చిరునవ్వు నవ్వా లనుకుంది. కానీ ఆమె పెదాలు విచ్చుకోడానికి భయపడ్డాయి. ఆనందంగా లేచి అతని కెదురు వెళ్ళాలనుకుంది కానీ, కాళ్ళు గిరుక్కున వెనక్కు తిరిగాయి. తనవాళ్ళ దగ్గరకెళ్ళి 'నాకు చాలా దాహంగా ఉంది. క్వార్టర్స్ కెళుతున్నా' నని చెప్పి పరుగులాంటి నడకతో క్వార్టర్స్‌కు దారితీసింది.

ఆనందంగా సునీత దగ్గరకు వస్తున్న రాబర్ట్ ఆగిపోయాడు. సునీత అంత హడావుడిగా ఎందుకెళ్ళిపోయిందో ఆ యూరోపియన్ యువకునికి బోధపడలేదు. అతను అక్కడ నుండి చిన్నగా నడుస్తూ ఒక పనస చెట్టు క్రింద ఆగాడు. ఆ ప్రక్కనే ఇద్దరు వయసులో ఉన్న ఆడపిల్లలు వాళ్ళ మధ్య స్పష్టంగా ఏదో సంభాషణ. రాబర్ట్‌కు ప్రతిదీ ఆసక్తే.

"అదేం, వనజా! మీ అన్నయ్యకు శ్యామంతిని కదూ అనుకున్నారు. మరలా ఆ అమ్మాయి నెందుకు ముగించుకున్నారు?"

"ఆ అమ్మాయి శీలం మంచిదికాదని తెలిసింది. మధూ. తెలిసి తెలిసీ అలాంటి పిల్లను ...," ఆతర్వాత వాళ్ళు కదిలి వెళ్ళిపోయారు.

రాబర్ట్ వాళ్ళవైపే చూస్తూ ఆలోచిస్తున్నాడు.

"భారతీయులలో శీలాని కెంత విలువ! అదే తన దేశంలో అయితే డేటింగ్స్ పేరిట ఆడపిల్లల శరీరాల్ని ఎంతమంది మలినం చేసినా, ఆ పిల్ల పెళ్ళికి అర్హురాలే! శీలం..శీలం— దాని కెంత విలువ ఉండాలి! అది ఒకరి సొంతమే కావాలి...రాబర్ట్‌కి భారతీయులు శీలాని కిస్తున్న విలువ చూస్తుంటే అందులో చాలా ఔన్నత్యమున్న ట్లనిపిస్తూంది. ఆ పవిత్రతను రాబర్ట్‌లోని అమెరికన్ రక్తం గాఢంగావాంఛిస్తూంది. అతను బ్రహ్మచారి. అతని వయస్సు ముప్పయి రెండు.

■ ■ ■ ■

"వెరీ గ్లాడ్. వెరీ గ్లాడ్. సంతోషం" రాబర్ట్ చాలా ఆనందంగా, చాలా సంబరంగా పసిపిల్లాడిలా మెరుస్తున్న తేనె కళ్ళతో, విచ్చుకుంటున్న కెంపు పెదాలతో ఆమె పక్కగా వచ్చి అన్నాడు.

అందరూ దేవుని దర్శనానికి లోపలికెళితే అందులో నమ్మకంలేని సునీత కోవెల చుట్టూ చెక్కబడిన ఆ కళా నైపుణ్యాన్ని పరిశీలనగా చూస్తూంది. అతని కంఠాన్ని పోల్చుకుని ఆనందంగా అతనికి విష్ చేసింది. ఒంటరిగా ఉన్న ఆమెకు ఆ సమయంలో రాబర్ట్ తోడు చాలా ఉత్సాహాన్ని సంతోషాన్ని కలిగించింది.

'ఎందుకు? ఎందుకు? ఎందు కలా సంతోష పడుతున్నా డతను? తనను చూడగానే ఎందు కతని కళ్ళు మెరిశాయి? ఎందు కంత ఆదరంగా తన స్నేహాన్ని ఆహ్వానిస్తున్నాడు? పన్నీటి జల్లులా ఎంత హాయిగా ఉంటుం దా నవ్వు!'

"సునీతాగరూ!" అతను మాటల కొరకు తడుము కుంటున్నాడు.

"సునీతాగరూ!" కాదు, "సునీతగారూ" అనాలి అని నవ్వింది. అతని చనువు, ఆప్యాయత ఆమె బలవంతంగా కప్పుకుంటున్న గాంభీర్యాన్ని వదలగొడుతూంది. స్వతహాగా సునీత కలుపుగోలుపిల్ల. కానీ ఆ అమ్మాయి జీవితం ఆమెను మరో మనిషిని చేసింది. ఆ ధోరణిని ఛేదిస్తున్నా డతను.



చిత్రం— పి. కోటేశ్వరరావు (కరీంనగర్)

"సునీతా అనండి చాలు."

"సరె, సరె." తలూపుతూ అన్నాడు.

అతని మెరిసే కళ్ళనే చూస్తూంది సునీత. అతని కళ్ళలోకి చూడాలంటే ఆమె మెడ బాగా పైకి సాగాలి. సునీత కూడా బాగా తెలుపు. కానీ రాబర్ట్ రంగు ముందు ఆమె నలుపే.

"అక్కడ కూర్చొందాము రండి." ఈ మారు ఇంగ్లీషులో అన్నాడు.

"మీరు వచ్చీ రాని తెలుగులో మాట్లాడుతూంటే వినడానికి చాలా సరదాగా ఉంది నాకు. మీరు తెలుగులోనే మాట్లాడండి."

పకపక నవ్వాడు రాబర్ట్.

అతని నవ్వు చూస్తూ ఎన్ని గంటలయినా గడిపేయచ్చు అనుకుంది సునీత. ఆమెకు అతనితో హాయిగా కబుర్లు చెపుతూ గడపాలని ఉంది. ఆమెలో ఆ ఉత్సాహానికి, ధైర్యానికి కారణాలు మొదటిది— తనవాళ్ళంతా దైవదర్శనం ముగించుకుని అంత త్వరగా రాలేరని, రెండవది—తాము ఉండేది పబ్లిక్ ప్లేస్ కాబట్టి.

"అకడ కూచుందుము, వస్తారా?"

నవ్వుతూ కదిలింది సునీత. పది సంవత్సరాల తర్వాత ఆమె అనుభవిస్తున్న ఆనందపు క్షణా లవి. కానీ మరలా ఏదో బెరుకు, ఏదో సంకోచం, గిల్టీనెస్.

"మీరు చాల డిస్ ఇంటరెస్టింగ్‌గా ఉంటరు— ఎందు కాని ... అదే ... అదే ..." ఆ పదానికి తెలుగులో ఏమంటారో తడుముకుంటున్నా డతను.

"అనాసక్తంగా" అని దిద్దింది ఒక మామిడి చెట్టుకింద కూర్చుని గడ్డి పీకుతున్న సునీత.

"ఏమిట్టి, ఏమిట్టి?"

"అనాసక్తంగా."

"అనా ..."

"అనాసక్తంగా."

కొత్తపదం..."అనాసక్తం ... అనాసక్తం ... వెరీగుడ్!"

పకపక నవ్వింది సునీత.

అలా నవ్వుతున్న సునీత వంక కళ్ళు విప్పార్చుకుని చూస్తున్నాడు రాబర్ట్.

"మీరూ నవ్వితే చాల చాల బాంది."

ఉలిక్కిపడింది సునీత.

'తన నవ్వు బాగుందనా అత నంటున్నాడు! కానీ తన భర్త...తన భర్త ఏమనేవాడు— "వెకిలిగా అలా నవ్వుతా వెందుకు?"

తన ఎదురుగా నిల్చున్న ఆ యువతి కళ్ళలో కదిలిన నీలి నీడలను అతని తేనె కళ్ళు గమనించాయి.

"సారీ!"

తేరుకుంది సునీత!

"సారీ, సునీతా! మీ ఆడవాళ్ళ అందాన్ని ప్రెయిజ్ చెయకూడదు కదూ. నేను ఆల్‌వేస్ మరిచిపోతుంటను."

"ఫర్వాలేదు." మనసును విదిలించుకుంది సునీత. ఆమె దృష్టిలో అపురూపమైన ఈ కొన్ని నిమిషాలను తన చేదు గతం తాలూకు జ్ఞాపకాలతో పాడు చేసుకో దలుచుకోలేదు.

"మీరు ఏమీ చేసుతుంటారు? స్టడీస్ పూర్తి అయూయయా?"

శుష్కంగా నవ్వింది సునీత.

తన చదువు పూర్తయి, జీవితం పూర్తయి అప్పుడే ఎన్నేళ్ళయిందో?—తను చదువుకునే అందమైన రోజులు గడిచిపోయి ఎన్ని యుగా లయినట్టుందో? ఈ రెండేళ్ళలోనే ఎన్ని అనుభవాలో? ఏమని చెప్పాలి రాబర్ట్‌కి!

"బి. ఎ. పూర్తయింది" అంది ముక్తసరిగా కొన్ని సెకండ్ల తర్వాత.


"మీరు బి. ఎ. వెరీగుడ్! జాబ్ చేసుతునారా?"

లేదన్నట్టు తల అడ్డంగా వూపింది.

"వో! ఫర్‌గాట్ మి—మీ దేసంలో ఆడవాళ్ళంతా జాబ్స్ చేయరూకాదూ? మీకు హవుస్‌లో టైమ్ ఎలా గడుచును?"

నవ్వుకుంది సునీత.

'మా దేశంలో స్త్రీలకు వంట చేయడానికే టైమ్ చాలదని చెప్పాలా? లేక వచ్చీ పోయే చుట్టాలకు ఆతిథ్యం ఇవ్వడంలో సగం కాలం గడిచి పోతుందని చెప్పాలా? భర్త ఏ టైమ్‌కు ఇంటి కొస్తాడో, ఇంట్లో ఏ వస్తువు కనబడకపోతే ఏం రాద్ధాంతం చేస్తాడో అని వెయ్యి కళ్ళతో, వెయ్యి గుండెలతో ఇల్లు చక్క దిద్దుకోవడానికే టైమ్ లేదని చెప్పాలా? మనలో అవగుణాల్ని మరిచిపోయి ఎదుటి వ్యక్తి అవగుణాల్ని ఎంచడంలో టైమ్‌సరిపోదని చెప్పాలా?'




"మాకు మీలా ఫెసిలిటీస్ ఉండవుగా—అందుకని వంట చేసుకోను, పిల్లల్ని తయారు చేసి స్కూలుకు పంపను, బట్ట లుతుక్కోను, పాత్రలు తోముకోను ఇలా టైమ్ పాస్ అయిపోతుంది."

అతను చాలా ఆశ్చర్యంగా ముఖం పెట్టాడు ఆ జవాబుకు. ఇద్దరూ మవునంగా ఉన్నారు. రాబర్ట్ సునీత కళ్ళలోకి చూస్తూ అడిగాడు:

"మీరు మేరీడా?"

మనసులోనే తుళ్ళి పడింది సునీత. ఏ ప్రశ్న అయితే అతని నోటి వెంట ఈ కొద్దిపాటి టైమ్‌లో రాకూడదని కోరుకుందో అదే వచ్చింది.

పెళ్ళయిందన్నట్టు తలూపిం దామె.

"చిల్డ్రన్?"

"లేరు."

"మీ హస్బెండ్ ఏమీ చేస్తూ ఉంటరు?"

"డాక్టరు."

"వెరీ గ్లాడ్! నాకు పరిచయం చేస్తారా?"

దిగులుగా చూసింది సునీత.

"ఇకాడికి వచారా?"

శూన్యంగా చూసిం దామె.

"నేను ఆయన్ను మీట్ అవ్వచ్చా?"

స్పృహ తెచ్చుకుంది సునీత.

"ఉహూఁ—ఆయన నాకు విడాకు లిచ్చారు."

అతను దిమ్మెర పోయాడు. అతని తేనెకళ్ళు అసహనంగా కదలాడాయి.

"మీకు విడాకులా? మీ దేశంలోకూడా విడాకులా?" అతను ఇంగ్లీషులో సంభాషణ మొదలు పెట్టాడు.

సునీత మాట్లాడలేదు. మాట్లాడ్డానికి ఏముంది గనక?

"ఎందుకని? ఎందుకని?" చాలా విచారంగా అడిగా డతను.

"అతనికి నే నిష్టం లేదు." తల వంచుకుని అంది సునీత. ఆమె గుండె నిండా దిగులు పేరుకు పోయింది. తన భర్తకు తనంటే ఇష్టం లేదనే సత్యం తన మనసులోకూడా మరోసారి తలుచు కోవడానికి ఇష్టపడని సంగతి అది.

"మీ రంటే ఇష్టం లేదా?" అని ఆశ్చర్యపడి, "ఓ కే. కానీ ఇష్టం లేకపోతే ఎందుకు మ్యారేజి చేసుకోవాలి?" అని బాధ పడ్డాడు.

"ఇందులో అతని తప్పేం లేదు. అతను పెళ్ళికి ముందు నన్ను చూడలేదు."

"పెళ్ళికి ముందు నిన్ను చూడలేదా?" ఇంకా ఆశ్చర్య పోయాడు రాబర్ట్.

"అది మా ఇంట్లో ఆచారం." ఆచారం అనే పదాన్ని నొక్కి పలికిం దామె.

రాబర్ట్ మెచ్చుకుంటున్న ఈ ఆచారాలు, ఈ సంప్రదాయాలు అంటే ఆమెకు ఎలర్జీ... ఒళ్ళు మంట.

"లైఫ్ అంతా కలిసి బతికే వాళ్ళు ముందు చూసుకోరా?" ఇంకా ఆశ్చర్యపోతూనే ఉన్నాడు రాబర్ట్. అతని కిది పెద్ద షాక్. తన లోని బలమైన ఉద్దేశాల మీద ఎదురు దెబ్బ.

"ఆచారాలంటే ఇవా?" అతని కేదో కొత్త సత్యం తెలుస్తున్నట్టుంది.

"ఇష్టం లేదు. అయితేమాత్రం మాలా డైవర్స్ ఇచ్చేయడమేనా? దీనికి హిందూ సంప్రదాయ మెలా ఒప్పుకుంటుంది?"

నవ్వింది సునీత. ఈ సారి పసిపిల్లాడి అమాయ కత్వాన్ని చూసి నవ్వినట్టు నవ్వింది.

"మా దేశంలోనూ విడాకులున్నాయని మీరు మరిచిపోతే ఎలా?"

ఈ సారి ఆలోచనలో పడ్డాడు రాబర్ట్.

"అతను మీకు విడాకు లివ్వడానికి కారణ మేమిటి?"

"కారణ మేమయి ఉంటుందని మీ రూహిస్తు న్నారు?" అని ఎదురు ప్రశ్న వేసింది సునీత.

"ఏదో స్ట్రాంగ్ కారణం లేనిదే మీ దేశస్థులు విడాకు లివ్వరుగా?"

"బలమైన కారణమా?" అని విచారంగా అని, "కారణాల్ని మేము కోర్టులకు సృష్టించి ఇస్తాం" అంది.

"ప్లీజ్, సునీతా! డిటెయిల్డ్‌గా చెప్పండి నాకు వినాలనుంది. మీరు నమ్ముతారా? అతనెవరో నాకు తెలియదు. కానీ మీకు డైవర్స్ ఇచ్చిన అతనంటే నాకు చాలా కోపంగా ఉంది. చాలా దిగులుగా ఉంది."

సునీత కళ్ళు విప్పార్చుకుని చూసింది. ఆరాధనగా చూసింది. కృతజ్ఞతగా, దిగులుగా చూసింది.

"అతను ... అతను వేరే అమ్మాయిని తెచ్చు కున్నాడు."

అతను క్షణం మాట్లాడలేదు.

"మీరు అబ్జెక్ట్ చేయలేదా?

"ఎందుకు చెయ్యం? చేస్తాం. చాలా అమాయ కంగా మా హక్కుల కొరకు పోరాడుతాం. కానీ మాకు తెలుసు, మా సమాజంలో మా హక్కులు అనే పదానికి విలువ లేదని."

రాబర్ట్‌కి ఆమె చెప్పే దేమిటో బొత్తిగా అర్థం కాలేదు.

"వాట్...వాట్...మరలా చెప్పండి."

"ఏమీ లేదు. మా సమాజం మగవాడితో అడ్జస్ట్ అవమంటుందే గానీ, అతనిని అబ్జెక్ట్ చేయమనదు. అతనితో రాజీపడమని చెపుతుందేగానీ అతన్ని మందలించదు."

"నిజమా? మీ వ్యవస్థలో ఒక మగాడికి ఒక ఆడదేకదూ?"

కసిగా చూసింది సునీత.

"నిజమే. అది బయట ప్రపంచానికి, మంత్రా లకు, పెళ్ళికి, మంగళసూత్రానికి."

ఈసారి కూడా రాబర్ట్ కేమీ అర్థం కాలేదు.

"మీరు అబ్జెక్ట్ చేస్తే మీ కతను డైవర్స్ ఇచ్చాడా?" అతని ప్రశ్నలో కుతూహలం, ఆవేదన—సమపాళ్ళలో.

తల అడ్డంగా వూపింది సునీత.

"లేదు. నేనే అతనితో రాజీ పడ్డాను. వాళ్ళిద్దరి జీవితాల్ని ముడివేసుకుని అతని ఇంట్లోనే ఉండడానికి సిద్ధపడ్డాను. కానీ అదీ అతని కిష్టంలేదు."

"ఇష్టం లేకపోతే అందరూ వూరుకొన్నారా?"

చాలా విరక్తిగా చూసింది సునీత.

"వూరుకోలేదు. అతను నన్ను పుట్టింటికి పంపి నప్పుడల్లా వెళ్ళేదాన్ని. మరలా మా వాళ్ళు ఆడదానికి భర్తతోటిదే జీవితం అని పాఠాలు చెప్పి వెళ్ళ మన్నప్పుడల్లా మరలా ఆయన దగ్గరకు వెళ్ళేదాన్ని. మరలా మామూలే. నా ముఖం చూడలేని క్షణాల్లో నన్ను తరిమేస్తే, పుట్టింటికి వచ్చేదాన్ని. మరలా మా వాళ్ళు రాయబారాలు జరిపి పంపిన మూడో నాటికి అతను తిట్టి, కొట్టి రైలెక్కించేవాడు—ఇలా ఇలా మా పుట్టింటి వాళ్ళు—నా భర్త—మీరు రక్షిస్తారన్న వీళ్ళిద్దరూ నాతో బంతాట ఆడు కున్నారు. ఆఖరుకు ఒక సంవత్సరం క్రితం నాకు విముక్తి లభించింది. నాకు విడాకు లిచ్చా డతను" అని ఆగి అతని ముఖం వంక చూసింది సునీత. అతని ముఖంలో ఆమెకు అర్థం కాని భావాలు—గజిబిజిగా.

"సారీ! అచ్చ తెలుగులో మాట్లాడేశాను—మీ కర్థమయిందో లేదో!"

అర్థమయిందన్నట్టు తలూపా డతను. చాలా సేపటి దాకా అతను మాట్లాడలేక పోయాడు.

అతను నోరు విప్పి ఏదో అనబోయేంతలో సునీత అన్న ఆమెను వెతుక్కుంటూ వచ్చాడు. అతను ఈమధ్యనే ఎమ్. ఎస్‌సి. పూర్తి చేశాడు.

"అరె...నువ్విక్కడున్నావా? అత నెవరు?"

అన్నను చూస్తూనే లేచి నిల్చుంది సునీత.

"ఇక్కడ పరిచయమయ్యారు." తల వంచుకునే చెప్పింది.

రాబర్ట్ గ్రీట్ చేయబోయాడు. అతను రాబర్ట్ వైపు చూడలేదు.

"రా. అయినా అతనితో నీకేం పని?" అతను కదిలాడు. రాబర్ట్‌కు అతనన్నమాటలు అర్థమయ్యాయి. సునీత తల కాస్త వెనక్కు తిప్పి సెలవు తీసుకుంటున్నట్టుగా తల వూపింది. రాబర్ట్ అప్రయత్నంగా చేతులు జోడించాడు. అతని తేనెకళ్ళలో తడి— ఆ రోజు తనని చూడగానే ఎందుకంత వడిగా వెళ్ళిపోయిందో ఇప్పుడు అర్థమయిం దతనికి.

• • •

పిన్ని కూతురు పెళ్ళి పందిట్లోకి రాబోయిన సునీత చిరునవ్వుతో నిల్చొనున్న రాబర్ట్‌ను చూసి తుళ్ళిపడి స్తంభంచాటు కెళ్ళింది. ఇప్పుడు తను తనని పలకరిస్తే, ఇంకేమైనా ఉందా? తన చుట్టూ తనని రక్షించడాని కున్న హస్తాల తాలూకు చూపుల్ని తను భరించగలదా?

స్తంభాన్ని ఆనుకుని నిల్చొనున్న అతను కాస్త కదిలి సర్దుకుని నిలబడి పందిట్లోకి చూశాడు. పట్టు చీరెల రెపరెపలు, పిల్లల కేరింతలు, జరీ కండువాల హడావుడి — ఎంత బాగుంటుంది అలా— నలుగురో, పదిమందో ఫ్రెండ్స్ మధ్య రిజిస్ట్రార్ ఆఫీసులోనో, చర్చిలోనో ఉంగరాలు మార్చుకోవడం — ఎంత చప్పగా ఉంటుందది! ఈ విషయంలో భారతీయు లెంత అదృష్టవంతులు! పెళ్ళి తంతులోని తీపి గుర్తులు చాలవా శేషజీవితాన్ని గడిపేయడానికి?

రాబర్ట్ చూపులు పెళ్ళికూతురు మీద కెళ్ళాయి. పెళ్ళి కొడుకు ఆమె పచ్చటి పాదం మీద తన నల్లటి పాదం ఉంచి నొక్కుతున్నట్టు న్నాడు. ఆ తీయనిబాధ ఆమె ముఖం మీద ప్రతిఫలిస్తూంది. అత నేదో గుసగుసలాడ తున్నాడు. ఆ పిల్ల నవ్వు నాపుకోను ప్రయత్నిస్తూంది.

రాబర్ట్ ప్రియంగా ఆ పెళ్ళి తంతుని చూస్తున్నాడు. అతను కల్యాణ మండపంలో ఏ పెళ్ళి జరిగినా మిస్ అవడు. అతనికి భారతీయ ఆచారాల మీద మక్కువ ఎక్కువ. ఆ ఆచారాల మధ్య జరిగే పెళ్ళి తంతంటే ఇష్టం.

రాబర్ట్ చూపులు పెళ్ళికొడుకు మీదకు మళ్ళాయి. అతని జ్ఞాపకాల పొరల్లో ఏదో కదలిక— వడివడిగా నడుస్తూ పెళ్ళికొడుకు దగ్గర కెళ్ళాడు.

ఆ నిలువెత్తు యూరోపియన్ యువకుడి వంక అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అత నిదేం గమనించటం లేదు. నేరుగా పెళ్ళికొడుకు దగ్గర కెళ్ళి నిల్చున్నాడు. తలెత్తి చూసిన పెళ్ళికొడుకు ముఖంలో కలవరం.

ఇతను ... ఇతను సుధాకరే — మొన్న మొన్న అమెరికాలో ఉన్న సుధాకర్ ఇక్కడ—ఇలా?

ఆరేళ్ళ అమెరికాలో డెసమోనాతో కాపురం చేసి, ఇద్దరు బిడ్డలకు తండ్రి అయిన సుధాకర్ మరలా పెళ్ళి పీటల మీదా?

"హలో, సుధాకర్!" అప్రయత్నంగా విష్ చేశాడు.

"హాయ్ రాబర్ట్" తన మలినమైన ముఖాన్ని ప్రసన్నం చేసుకుంటూ గ్రీట్ చేసిన సుధాకర్‌ని స్పష్టంగా గుర్తించిన రాబర్ట్ గుండెలో మంటలు.

తను ఆరాధించే భారతీయ సంప్రదాయాలను ధ్వంసం చేస్తున్న సుధాకర్‌ని అతను క్షమించలేక పోయాడు. పవిత్రంగా పెళ్ళి పీటల మీద కూర్చోవాల్సిన జంటలో ఏ ఒక్కరు కలుషితమైనా భరించలేని రాబర్ట్ తన మనసులోని అలజడిని పెళ్ళి పందిట్లోకి నిర్భయంగా వదిలాడు. పెళ్ళి పందిట్లో కలవరం.

"ఫారిన్‌లో ఉండగా ఈ పెళ్ళి కొడుకు డెసమోనా అనే అమ్మాయిని పెళ్ళాడి, ఆ అమ్మాయికి ఇద్దరు బిడ్డల్ని కూడా ప్రసాదించాడట."

"ఫారిన్ రిటర్న్డ్ అంటూ మురిసిపోయారు. ఇప్పుడీ పిల్ల గొంతు కోస్తున్నారు."

"సరే—వూర్కోండర్రా. మగాడు సవాలక్ష తప్పులు చేస్తాడు. దీని కంత రాద్ధాంతం ఏమిటి?"

"రాద్ధాంతమా...ఇప్పుడీ పిల్లను డెసమోనాను వదిలేసినట్టే వదిలేసి ఫారిన్ పారిపోతే అప్పుడూ మగవాడి తప్పును సమర్థిస్తారా?" ఒక అమ్మాయి ఆవేశం.

"ఏదో కుర్రతనపు చేష్టలులే. ఇక ఫారిన్

## యువశక్తి

# మీ సాహితీ సంపద

నిర్వహణ: మంజుశ్రీ

### గత సంచికలో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు


1. చిలకమర్తి లక్ష్మీనరసింహ కవి రచించిన తెలుగు నాటకం—గయోపాఖ్యానం. ఈ శతాబ్దిలో లక్ష ప్రతులు అమ్ముడుపోయిన ఒకే ఒక స్వతంత్ర రచన.
2. ఏకాంతం.
3. గరిమెళ్ళ సత్యనారాయణ.
4. శంకరంబాడి సుందరాచారి.
5. మహాకవి జాషువా—ఫిరదౌసి కావ్యంలో.
6. దువ్వూరి రామిరెడ్డిగారి ఉమర్‌ఖయామ్ రుబాయిత్‌కు అనువాదం.
7. అని గిరీశం కన్యాశుల్కం నాటకం భరత వాక్యం పలికి తప్పుకున్నాడు.
8. రాంభట్ల జగన్నాథ శాస్త్రిగారి స్వీయ చరిత్రము. 1916వ సంవత్సరంలో వెలువడింది.
9. కీ. శే. నటరాజన్. 'శారద' అనే కలం పేరుతో రాశాడు.
10. డా. పోరంకి దక్షిణామూర్తి.

# 4

### ప్రశ్నలు

1. చిన్ననాటి ముచ్చట్లు పేరున స్వీయ చరిత్ర రాసుకొన్న దెవరు?
2. విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు రచించిన సుప్రసిద్ధ నవలా రచయిత.
3. మల్లాది రామకృష్ణశాస్త్రిగారి అసంపూర్ణ నవల.
4. చదువు అనే నవల మీరు చదివారా? ఎవరు రాశారు?-నాయకుడి పేరు, ఇంటిపేరు తెలిస్తే చెప్పండి?
5. క్షణ క్షణముల్ జవరాండ్ర చిత్తముల్ అన్న దెవరు?
6. పల్నాటి వీర చరిత్ర రచించిన మహాకవి? ఆయన బిరుదు?
7. కొమర్రాజు లక్ష్మణరావు గొప్ప ఏమిటి? ఒకే మాటలో చెప్పండి.
8. చేమకూర వెంకట కవి ఏ శతాబ్దం వాడు? ఆయన రచించిన ప్రసిద్ధ కావ్యం ఏది?
9. పరవస్తు చిన్నయ్యసూరి గారి ప్రసిద్ధి ఏమిటి?
10. వీరేశలింగం నడిపిన పత్రిక?

**సమాధానాలు వచ్చే సంచికలో**




పోయే ప్రసక్తే లేదుగా."

"ముహూర్తం టైమ్ అవుతోంది." పురోహితుడి కేక.

"ఆగవయ్యా! రా, స్వర్ణా, పెళ్ళిపీటల మీద నుండి వచ్చెయ్. అతనితో నీ సంసారం నరకం చేసుకోకు." పెళ్ళికూతురు స్నేహితురాలు ఆవేశంగా స్వర్ణ చేయి పట్టుకుని లేపింది.

"అయ్యో! అయ్యో! ఇదేం విడ్డూరమమ్మా! పెళ్ళికుతూర్నే లేచి రమ్మంటున్నావు? మన సంప్రదాయాల్ని కూలదోయకు, తల్లీ ..." దవడ నొక్కుకుం దావిడ.

"ఆడపిల్ల శీలం పోయినట్లు పెళ్ళి పందిట్లో ఈ అలజడేమిటి? ఎవరో ఏదో అన్నారని బంగారం లాంటి సంబంధాన్ని వదులుకుంటామా? పెద్ద ఉద్యోగం, హోదా... పిల్లాడి అందం, డబ్బు, ఫారిన్ కారు—ఇవన్నీ చాలవూ ఆ పిల్లను అదృష్టవంతురాలిగా చేయను — మోగించండయ్యా భజంత్రీలు." గుంపులోనుండి ఒక పెద్ద కంఠం బిగ్గరగా అరిచింది.

దిగ్భ్రాంతిలో మునిగిపోయాడు రాబర్ట్.

తాను ఆరాధించే పవిత్ర భారతదేశపు ఆచారాల మధ్య అతి మధురంగా జరిగే పెళ్ళి తంతులో ఇంత సంకుచితత్వం ఉందా? పురోహితుడు ఉచ్చరించే మంత్రాలలో రెండు రకాల అర్థాలు స్ఫురిస్తాయా! ఇద్దరూ పవిత్రంగా ఉండాలనే సంప్రదాయంలో మగవాడికి కొన్ని కన్సెషన్సు ఉన్నాయా? ఆ కన్సెషన్సు ఆడపిల్ల వాడుకుంటే దానికి పరిష్కారం మృత్యువేనా?

పది రోజుల క్రితం ఇదే కళ్యాణ మండపంలో పెళ్ళి పీటల మధ్య పెళ్ళికూతురు ఎవరినో ప్రేమించి గర్భవతి అయిందని తెలిసేసరికి ఆమెను పెళ్ళికొడుకు తరఫువారు దూషించడమే గాక, ఆమె బంధుజనాన్నంతా అమానుషంగా దుయ్యబట్టి, శంకించి, పరువు ప్రతిష్ఠ లేని కుటుంబంలో చేసుకోవడం మా ఖర్మ అని — తప్పిపోవడం మా అదృష్టమంటూ — తమ ఆచారం బుగ్గి కలవనందుకు సంతోషపడుతూ ఒంటరిగా పెళ్ళి పీటల మీద పెళ్ళికొడుకు ఆ పిల్లను నిర్దాక్షిణ్యంగా వదిలేసి వెళ్ళినప్పుడు అడ్డుపడని సంప్రదాయం ఈ నాడు ఈ పిల్ల పెళ్ళిపీటల మీద నుండి ఆ అబ్బాయిని వదిలి పోతే తమ సంప్రదాయం అడ్డుపడుతూందా?

ఆడపిల్ల శీలాని కిచ్చే విలువ ఈ పవిత్ర భూమిలో మగవాడి కివ్వరా? ఎంతో పవిత్రంగా సంప్రదాయాల మధ్య జరిగే ఈ మహోన్నతమైన పెళ్ళి తంతులో పెళ్ళి కొడుక్కి, పెళ్ళికూతురికి ఒకే రూల్స్ లేవా? అమ్మాయి శీలానికి పెట్టే పరీక్ష మగవాడి శీలానికి పెట్టరా? తమ జీవితాల్ని పంచుకోబోయే సహచరులిద్దరికీ ఒకే రకమైన నీతి అక్కరలేదా? ఇద్దరి శీలాలకు పవిత్రత అవసరం లేదా? ఒక్క ఆడపిల్ల శీలం భద్రంగా ఉంటే చాలా?

తమ జీవితంలోకి ఆహ్వానించే అమ్మాయి శీలం పవిత్రంగా ఉండాలని అబ్బాయి కోరుకున్నట్లే అమ్మాయి కోరుకోవడంలో న్యాయం లేదా?

ఆడపిల్ల గుండెలోనుండి శరీరం లోకి ప్రవహించే రక్తం ఒక రకంగా, మగపిల్లాడి గుండెలో నుండి శరీరంలోకి ప్రవహించే రక్తం మరో రకంగా ఉంటుందా?

రాబర్ట్ మనసు వికల మయిపోయింది.

"ఇదిగో అక్షింతలు చల్లండి"అంటూ తన చేతిలో పెట్టబోయిన అక్షింతలు అందుకో కుండానే బయట కొచ్చేశాడు.

అతనికి తను ఆరాధించే ఈ ఆచారాల నడుమ అపశ్రుతి వినిపించడం భరించరాని వేదనగా ఉంది.

## నన్నయ్య కన్నా...

ధారాశుద్ధి, నిర్దుష్టత, మాధుర్యము మొదలైన గుణాలననుబట్టి చూస్తే ఈ మహాకవి సర్వదా నన్నయ్యకు మించుతాడు.

ఈ పోతరాజుగారంటే కవులలో అందరికీ అపారమైన గౌరవం. ఆ గౌరవం అంతా ఇంతా అని చెప్పడానికి అలవి కాదు. భాగవత ప్రతి పాద్యుడైన శ్రీకృష్ణ భగవానుణ్ణి ప్రేమించేవారి కంటే కూడా పోతరాజుగారిని ప్రేమించే వారే లోకంలో విస్తారంగా ఉంటారు.

- చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి

తన దేశ స్త్రీల ధైర్యాన్ని అతను మెచ్చుకోలేనట్టే, ఈ రోజు పెళ్ళి కూతురు స్థానంలో ఉన్న ఈ భారతీయ స్త్రీ పిరికితనాన్నికూడా మెచ్చుకోలేక పోయాడు.

• • •

"రాబర్ట్!" వెనగ్గా వచ్చి మెల్లిగా పిలిచింది సునీత.

"సునీతా! ఈ మార్నింగ్..."

మధ్యలో అడ్డుపడి "నే నక్కడే ఉన్నాను, రాబర్ట్" అంది సునీత.

"సునీతా! నువ్వక్కడే ఉన్నావా? కనీసం నువ్వయినా ఖండించలేకపోయావా?"

"నేనా... ఖండించడమా? నీవు మా ఆచారాల మీద పెంచుకున్న మమకారాన్ని సడలించడం ఇష్టం లేక ఇన్ని రోజులు చెప్పలేదు కానీ, నాకు నవ్వడానికే అధికారం లేదు. మాట్లాడ్డాని కుంటుందా? నీకు తెలుసా—నేను మంచి బట్టలు కట్టుకో కూడదు... సినిమాలు చూడకూడదు. నా కిష్టమైన వ్యక్తులతో మనసారా మాట్లాడుకో కూడదు. ఇవన్నీ నేను చేస్తే తప్పు లవుతాయి. ఎందుకో తెలుసా, రాబర్ట్? నాకు భర్త లేడు. అందుకే... అందుకే నేను నా కిష్టమైన పద్ధతిలో నడుచుకో కూడదు."

"సారీ, సునీతా!" చప్పున ఆమె చేతిని పట్టుకున్నాడు రాబర్ట్. అతని రక్తం యూరోపియన్ రక్తం. ఆ రక్తంలో ప్రవహించే ఆవేశం అతని చేత ఆ పని చేయించింది. అతని బలమైన చేతిలో ఆమె చెయ్యి సన్నగా కంపించింది. మధురమైన బాధతో వణికింది.

"సునీతా! సునీతా! నిజమా? భర్త లేకపోతే మీ జీవితంలో ఇన్ని రెస్ట్రిక్షన్సా?"

సునీత కళ్ళెత్తింది. ఆ కళ్ళలో సన్నటి తడి. ఆమె చెయ్యి ఇంకా అతని చేతిలోనే ఉంది.

"సునీతా! నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను— నువ్వు ఒప్పుకుంటావా?"

అతని రక్తంలో అణువణువునా ఆవేశం.

ఆమె గుండె ఝల్లుమంది. తన వూహల్లో నిర్మించుకున్న సమావేశ మిది. అది జీవితాంతపు వూహ అని తెలిసినాకూడా ఈ నాలుగు రోజులుగా ఆ వూహం బతుకును ఆమె కొనసాగిస్తూనే ఉంది. అందులోఆనందాన్నిఅనుభవిస్తూనేఉంది,కానీదీన్నిఆమె వూహించినా ఆశించ లేదు. కానీ తన వూహ యథార్థమవబోతుంటే ఆమె గుండెలో ఆ నిమిషంలోనే కోటి కలలు, గుండె నిండిన మధురమైన సంతృప్తి.

"చెప్పు, చెప్పు, సునీతా! నువ్విలా ఉండడానికి వీలులేదు."

ఆమె కళ్ళు విప్పార్చుకుని చూసింది. తన తండ్రి, తన తల్లి, తన అన్న—ఎవరూ అనని మాట ఇది. ఎందుకనరు అంటారు కానీ ఇలా అనరు.

'సునీతను ఇలా చూడడం గుండె కోతగా ఉంది' అంటారు కానీ 'ఈ జీవితాన్నుండి సునీతను బయట పడేయాలి' అని అనరు, అనలేరు, పాపం. అలా అనలేని వాళ్ళ అశక్తత వాళ్ళది కాదు, ఈ సమాజానిది.

సునీత మౌనం అతని ఆవేశాన్ని కొంతచల్లార్చింది.

"ఎక్స్‌క్యూజ్ మీ, సునీతా! నేను నీ మనసు గాయం చేశానా?"

లేదన్నట్టు తల అడ్డంగా వూపింది సునీత.

"నే నంటే నీ కిష్టమేనా? నా చెయ్యి పట్టుకోవ డానికి నీ కభ్యంతరం లేదా?"

ఇష్టమే నన్నట్టు తలూపింది సునీత.

"అయితే మీ వాళ్ళకు చెప్పెయ్. ఇక్కడే ఈ పవిత్రమైన కొండ మీదే మనిద్దరం పెళ్ళి చేసేసు కుందాం."

కళ్ళు విప్పార్చుకుని చూస్తోంది సునీత. ఆ పెళ్ళి అనే శబ్దమే ఆమెకు చాలా ఆనందాన్నిస్తోంది. తన్మ యత్వంలో నింపేస్తోంది. అంతర్గతంగా ఆమెకు తెలుసు, ఇది జరిగేది కాదని. అయినా ఆ విషయం అంత తొందరగా అతనికి చెప్పి ఈ మాధుర్యాన్ని చంపుకోవాలని లే దామెకు.

"సునీతా! మీ డాడీ దగ్గర కొచ్చి చేప్పేస్తాను. చెప్పేయనా?"

అతని ఆనందానికి ముచ్చటేస్తోంది సునీతకు. తనను పెళ్ళి చేసుకోవడం, తనతో జీవితాన్ని గడపడం అదో వరంగా, పెద్ద ఆనందంగా భావిస్తున్న ఆ పాశ్చాత్య యువకుణ్ణి ఆరాధనగా చూసుకుంటోం దామె.

ఆ క్షణంలో 'నువ్వంటే నా కిష్టం లేదు' అన్న తన భర్త గుర్తు కొచ్చాడు. అలా గుర్తు చేసుకోవడం ఇష్టంలేని దానిలా మరలా రాబర్ట్‌తో తన భావి జీవితం అబద్ధమవుతుందని తెలిసినా వూహించ డంలో మునిగిపోయింది.

"మాట్లాడవేం, సునీతా! మాట్లాడు—ప్లీజ్! మాట్లాడు!"

తప్పదు ... తప్పదు. తనిక మాట్లాడాలి. తనిక వాస్తవంలోకి వెళ్ళిపోవాలి. ఈ మాధుర్యాన్నుండి తనని తానే లాగి విషాదంలోకి, చేదు సత్యంలోకి విసిరి వేసుకోవాలి.

"మీ డాడీకి ఎప్పుడు చెప్దాం?"

నోరు విప్పింది సునీత.

"ఉహూఁ, రాబర్ట్. వాళ్ళు ఒప్పుకోరు !"

ఉలిక్కిపడ్డాడు రాబర్ట్. అంతవరకు అతని కా వూహే లేదు. 'వాళ్ళు ఒప్పుకోరా? ఎందుకు ఒప్పుకోరు?' అతనికి హఠాత్తుగా గుర్తొచ్చింది. తను ఆరాధించే సంప్రదాయాలు గుర్తొచ్చాయి. అయిదు నిమిషాలు మౌనంగా ఆలోచించిన రాబర్ట్ అన్నాడు:

"వాళ్ళను నేను కన్విన్స్ చేస్తాను, సునీతా!"

సునీత గుండె అతని పట్ల కృతజ్ఞతతో నిండి పోయింది.

నీ తల్లితండ్రులను ఒప్పించుకో అనడంలే దతను. ఒప్పిస్తా నంటున్నాడు.

"రాబర్ట్! మీకు మా సంప్రదాయాలు, ఆచా రాలు ఇష్టం కదూ? మరి నన్ను పెళ్ళి చేసుకుంటా నంటున్నారు మీరు." హఠాత్తుగా అడిగింది సునీత.

"నిన్నెందుకు పెళ్ళి చేసుకో కూడదు?" అమా యకంగా అడుగుతున్న రాబర్ట్ వంక చూసి చిన్నగా నవ్వింది సునీత.

"నాకు ఒకసారి పెళ్ళయిపోయింది. ఆడదానికి రెండో పెళ్ళి మా సంప్రదాయానికి విరుద్ధం."

"పెళ్ళి విరుద్ధమా? ఇందులో తప్పేముంది? నీ భర్త నిన్ను వదిలేశాడు. నీ ట్రయల్స్ నువ్వు చేశావు. అతను క్రూరుడు—నిన్ను కాదన్నాడు. మరి తర్వాత నీకు భర్త అవసరం లేదూ? భర్త ఉండి నువ్వు నాతో ఉంటే తప్పు. అది భారతీయ సంప్ర దాయానికి విరుద్ధం కానీ ఇందులో ఏంతప్పుఉంది?"

విచారంగా చూసింది సునీత. భారతీయ సంప్ర దాయా లేమిటో పూర్తిగా తెలియదు రాబర్ట్‌కు. ఏవో కొన్ని తెలుసుకుని వాటిమీద ఇష్టాన్ని పెంచు కుని వాటిని ఆరాధిస్తున్నాడు.

"ఉహూఁ—అలాటి వాటినైనా మా సంప్రదాయం భరిస్తుంది. చూసీ చూడన ట్లూరుకుంటుంది. కానీ, రెండో పెళ్ళిని మా సమాజం హర్షించదు." కసిగా అంది సునీత.

ఈ సత్యం అతని గుండెలో ఉన్న సంప్రదా యాల ఆరాధన మీద పెద్ద దెబ్బే తీసింది.

'ఇదే నిజమైతే భారతీయతలో ఎక్కడుంది పవిత్రత?'

"సునీతా!" అరిచినట్టుగా పిలిచాడు రాబర్ట్.

"నిజమా? నిజమా? ఇది నిజమా, సునీతా?"

పేలవంగా నవ్వింది సునీత. ఆ నవ్వులో అతనికి సర్వం అర్థమయిపోయింది. అతని మనస్సు వికల మయిపోయింది. అతను చాలాసేపటి దాకా మాటాడ లేకపోయాడు.

"ఎందు కిష్టం ఉండదు వాళ్ళకు? తన బిడ్డ సుఖపడుతుంటే ఎందుకు ఒప్పుకోరు?"

## ప్రకాశం తలపెట్టిన స్మారక చిహ్నం

"మనదేశంలో ముఖ్యంగా తెలుగు దేశంలో భారతం వ్రాసిన నన్నయాదులకీ, భాగవతం వ్రాసిన పోతన్నకీ వాళ్ళ గ్రంథాలు తప్ప వారి సంతతి వారికి ఉత్సాహం కలిగించి గర్వం కలిగించే చిహ్నాలేవీ లేనేలేవుకదా ... ఒక స్మారక చిహ్నం కట్టాలని నాకు సంకల్పం కలిగింది. కాని,తరవాత జీవితపు ఆందోళనలో నే నా పని చెయ్యలేకపోయాను."

**- ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు స్వీయ చరిత్ర-11వ ప్రకరణం**

సునీత జవాబు చెప్పలేదు.

అతనిలో హఠాత్తుగా ఒక అనుమానం. "సునీతా! నన్ను చేసుకోవడం నీ కానందంగా ఉంటుందా? నాతో నువ్వు అడ్జస్ట్ కాగలవా?"

సునీత గుండె గబగబ కొట్టుకొంది.

'ఇంత మంచి వ్యక్తితో తను అడ్జస్ట్ కాలేదా? అతనితో తను సుఖపడలేదా?'

"చెప్పు, చెప్పు, సునీతా?"

సునీత ఆలోచిస్తోంది. తన గుండెలో ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే ఇష్టమనే చెప్పాలి. కానీ ఆ తర్వాత అతన్ని ఎలా కాదనాలి?

"చెప్పు... చెప్పు, సునీతా! నాతో జీవితం నీ కిష్టమేనా?" అతను కాస్త ముందుకు వంగి ఆమె జవాబు కొరకు ఆత్రతగా ఎదురుచూస్తున్నాడు.

ఈ ప్రపంచంలోని కొన్ని కోట్ల జనాభాలో ఇలా ఒకరి మీదే ఎందుకు ప్రేమ ఉద్భవిస్తుందో! చాలా అద్భుతమైన విషయమిది.

సునీతకు అబద్ధం చెప్పాలనిపించలేదు. ఇష్టపడ్డ వ్యక్తిచేత ప్రేమించబడుతున్న ఈ అదృష్టాన్ని, దాని తాలూకు ఆనందాన్ని కొన్ని ఘడియలైనా అనుభవించాలని ఉం దామెకు.

"నువ్వంటే చాలా చాలా ఇష్టం." కళ్ళు వింత తేజస్సుతో మెరుస్తుండగా అనేసింది సునీత.

అతని కళ్ళు మెరిశాయి. చప్పున తన చేతిలో ఉన్న ఆమె చేయి తన పెదాల కానించుకుని వదిలేశాడు.

"థాంక్స్ ... థాంక్స్, సునీతా!"

అతని ఆనందం చూస్తే చాలా దిగులేసింది సునీతకు. తను ఒప్పుకోగానే పెళ్ళయి పోయినట్టు సంబరపడిపోతున్నా డతను.

"కానీ ... రాబర్ట్ ..."

"నో ... నో. ఏమీ చెప్పద్దు. నేను నిన్ను గెలుచుకుంటాను. మీ ఫామిలీ మెంబర్స్‌తో యుద్ధం చేసి ఒప్పించి గెలుచుకుంటాను."

ఆమె అతని వంక కన్నార్పకుండా చూస్తోంది.

"ఓ కే, సునీతా! మీ డాడీతో నేను మాట్లాడ తాను."

అక్కడ చాలామంది వీళ్ళిద్దర్నీ ఆసక్తిగా చూస్తు న్నారే గాని, వీళ్ళిద్దరి సంభాషణ ఇంగ్లీషులో జరగ డంతో వీళ్ళు మాట్లాడుకునేదేమీ బోధపడలేదు.

ఆమె వెళ్ళిపోవడానికి లేచింది. అతని చేయి గాలిలోకి లేచింది. ఆమె టా ... టా చెప్పి కదిలింది.

ఆమె వెళ్ళిపోతోంది. ఆమె పొడవాటి జడ అటు, ఇటు వూగుతూ కనుమరుగై పోయింది.

రాబర్ట్ మనసు నిండా ఆనందం. వాళ్ళ పెద్ద వాళ్ళు తమ బిడ్డ సుఖపడుతుందంటే ఆనందంగా ఒప్పుకుంటారనే భరోసా. అక్కడే కూర్చున్నాడు. అతని ఆలోచనల నిండా సునీత కదులుతూంది.

• • •

రాబర్ట్ పక్కకు తిరిగి చూశాడు. ఆరడుగుల తెల్లటి శరీరం మీద అదే రంగులో ఉన్న గ్లాస్కో పంచె కట్టులో ఉన్న రాబర్ట్ మెడలో మాల చాలా బరువుగా, చాలా కొత్తగా ఉంది. తలమీద బరువుగా తలగుడ్డ. నవ్వుకుని తనకు మరికొన్ని నిమిషాల్లో సర్వస్వం కాబోతున్న సునీత వైపు చూశాడు.

అక్కడక్కడ జరీ బుటాలున్న సింధూరపు రంగు చీర, నుదుట పాపిటి బొట్టు క్రిందగా కల్యాణపు బొట్టు, తెల్లటి బుగ్గమీద నల్లటి చుక్క—సునీత చిరు కదలికలకు వూగుతున్న జుమ్కాలు, చంప సరాలు, చెక్కినట్లున్న ముక్కున మెరుస్తున్న తెల్ల రాళ్ళ ముక్కెర, దాన్ని చెవ్వుకు కలుపుతూ సన్నటి తెల్లరాళ్ళ చైను, ఉందో లేదో అన్నట్లున్న నడుముకు వడ్డాణం, మెడలో రకరకాల హారాలతో భువన మోహనంగా ఉన్న సునీత అలంకారాల అందాన్ని మించి ఆమె పెదాల మీద మునుసిగ్గుతో తారాడే నవ్వు మరీ ముగ్ధ మనోహరంగా ఉంది. ఆ నవ్వును రాబర్ట్ తన గుండెలో పదిలపరుచు కుంటూ, ఆమె అధరాల మధురిమను అందుకోవాలనే కోరికను వాయిదా వేసుకుంటూ, పురోహితుడు చెప్పే మంత్రాలను శ్రద్ధగా విని ఉచ్చరిస్తూ,చుట్టూ

జీవం పోస్తున్న నా సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ, మరో ప్రపంచంలో ఉన్న రాబర్ట్ అప్పటి కప్పుడు వచ్చిన వర్షంలో తడిసి ఈ లోకంలోకి వచ్చి తన అందమైన వూహాలు నిజం కాబోతున్నందుకు సంతోషపడుతూ తన క్వార్టర్స్ వైపు వడివడిగా నడిచాడు.

• • •

సునీతతో నడిచి వచ్చిన ఆ పాశ్చాత్య యువకుడు కోరిన కోరికకు సునీత కుటుంబ సభ్యులంతా మొదట తెల్లబోయారు. తర్వాత ఉగ్రులయ్యారు. అయినా తమాయించుకుని మర్యాదగానే ఇలా చెప్పారు:

"ఇది సాధ్యమయ్యే పనికాదు. మేము బ్రాహ్మలం. పైగా అరవ ద్రావిడులం. మాలో మేము శాఖ మారినా పెళ్ళిళ్ళు చేసుకోం. అలాటిది నీకు మా బిడ్డ నివ్వడం అనే ప్రసక్తే లేదు. పైగా దాని భర్త బ్రతికే ఉన్నాడు. ఆడపిల్లకు రెండో పెళ్ళి చేసి కులాన్ని పోగొట్టుకునే సాహసం మాలో లేదు. ఇక మీరు మాకు కష్టం కల్పించకపోతే మీకు కృతజ్ఞులం."

ఆ మర్యాదను రాబర్ట్ నిలుపుకోలేదు. వాళ్ళను ఎలాగైనా ఒప్పించే ప్రయత్నంలో పడడంతో సునీత తండ్రి కొంత ఆవేశపడ్డాడు. నలుగురూ వచ్చి చోద్యం చూడసాగారు.

సునీత అన్న లేచి నిల్చున్నాడు.

"మిస్టర్ రాబర్ట్! మీరు నాతో వస్తారా?" అన్నాడు ఇంగ్లీషులో. రాబర్ట్ మాట్లాడే తెలుగు కూడా వాళ్ళకు చిరాగ్గా ఉంది.

రాబర్ట్ లేచి నిల్చున్నాడు. అందరి దగ్గర సెలవు తీసుకున్నాడు. సునీతతో మరలా కలుస్తానని చెప్పి కదిలాడు.

• • •

"చూడండి—మాది గౌరవనీయమైన ఫేమిలీ. మీరు సునీతలో మరలా కోరికలు రేకెత్తించి ఆమెను అసంతృప్తిలోకి లాగడం బాగాలేదు."

"అసంతృప్తి ఎందుకుండాలి? అవకాశాలు లేకపోతే సరే. అవకాశ మున్నప్పుడు మనిషి తృప్తిగా ఎందుకు బ్రతగ్గూడదు?" చంద్రగిరి మెట్లదగ్గరున్న హోటల్లో కేంటీన్‌లో కూర్చున్న రాబర్ట్ ఎదురు ప్రశ్న వేశాడు.

"మా బ్రతుకు మాది కాదు. మా చుట్టూ ఒక సమాజం ఉంది. దానికోసం కూడా మేము బ్రతకాలి."

"వెల్ ... ఒప్పుకుంటాను. సాంఘిక భద్రత కోసం ఈ సమాజాన్ని గౌరవించాలి. మీ కట్టుబాట్లు నాకూ ఇష్టమే. కానీ మన ఆచారాలు మన సుఖాన్ని, శాంతిని దోచుకో కూడదు. ఏమంటారు?"

"సుఖానికి నిర్వచనం ఏముంది? ఇప్పుడు సునీత సుఖంగానే ఉంది."

"సునీత సుఖంగా ఉందా? అలా అని మీకు సునీత చెప్పిందా? మీరు వూహిస్తున్నారా?" తీవ్రంగా అడిగాడు రాబర్ట్.

"ఇక వేరే మార్గం లేదు గనుక సునీత తృప్తి పడాలి—తప్పదు."

"మరో మార్గం లేదా? అసలా మార్గం కొరకు మీరు ప్రయత్నించారా?"

"ప్రయత్నమా? ఉహుఁ నేనూ ఒప్పుకుంటాను. చెయ్యలేదు అందరికీ అన్ని సుఖాలూ అందవు. ఆ సత్యాన్ని మేము జీర్ణించుకోవాలి. తప్పదు."



"వెల్! ఇక్కడా ఒప్పుకుంటున్నాను. అందరికీ అన్ని సుఖాలు దొరకవు. కానీ, దొరికితే కూడా మీ రందుకోరా?"

"తరతరాలుగా వచ్చే సంప్రదాయం కంటే వ్యక్తి సుఖం మాకు ముఖ్యం కాదు. మీ కది అర్థం కాదు లెండి."

'సంప్రదాయం, సంప్రదాయం...' రెండుసార్లు మనసులో ఉచ్చరించుకున్నాడు రాబర్ట్.

'మనిషి సుఖాన్ని దోచుకునేదే సంప్రదాయమైతే, దాన్నా తనింతవరకు గౌరవిస్తూ వచ్చాడు.'

"ఓ. కె. మిస్టర్ మాధవ్ రావ్! ఈ సంప్రదాయాల గురించి వదిలేద్దాం. ఇప్పుడు చెప్పండి—మీ చెల్లెలు సుఖపడడం ఇష్టం లేదా?" తను తాగి వదిలేసిన కాఫీ కప్పును అసహనంగా కదుపుతున్న మాధవ్‌రావ్ ఉలిక్కిపడ్డాడు.

ఇది పెద్ద ప్రశ్న కాకపోవచ్చు. జవాబు చిన్నదే కావచ్చు. కానీ ఆ జవాబు చెప్పాక రాబర్ట్ అడగబోయే రెండో ప్రశ్నకి జవాబు తన దగ్గర సిద్ధంగా లేదు.

"అలా నిశ్శబ్దంగా ఉండకండి. నాకు జవాబు కావాలి."

"ఎందు కిష్టం లేదు? చెల్లెలు సుఖపడాలని ఎవరి కుండదు?"

"అయితే నన్ను పెళ్ళిచేసుకుని ఆమె సుఖపడుతుందని మీకు నమ్మకం కలిగితే మీరు ఇందుకు సమ్మతిస్తారా?"

ఈ ప్రశ్నకే మాధవ్‌రావ్ దగ్గర జవాబు సిద్ధంగా లేదు. అందుకే తెలివిగా "జీవితంలో పెళ్ళి ఒక్కటే కాదు సుఖాన్నిచ్చేది" అన్నాడు.

"ఓ కె. ఒప్పుకుంటాను. పెళ్ళి ఒక్కటే మనిషికి సుఖాన్నివ్వకపోవచ్చు. మానవ సేవలో కొందరికి సుఖం దొరికితే, ఆల్కహాల్ మత్తులో మరి కొందరికి సుఖం దొరకచ్చు. కానీ సునీతకు పెళ్ళి చేసుకోవడంలో సుఖం దొరుకుతుం దనిపిస్తే మీ రంగీకరించరా?"

మాధవరావు మూగవా డయ్యాడు.

పది నిమిషాల నిరీక్షణ తర్వాత మాధవరావు మరలా నోరు విప్పాడు.

"ప్లీజ్, మిస్టర్ రాబర్ట్! ఇది జరిగే పని కాదు."

"ఎందుకని?"

"మా చుట్టూ ఉండే సమాజం, ఆ సమాజంలో నివసించే మాకు ఉండే కొన్ని ఆచారాలు, సంప్రదాయాల మధ్య నిషిద్ధాలు మీకు అర్థం కావు."

రాబర్ట్ చాలా ఆశాభంగం చెందాడు. నిట్టూరుస్తూ అన్నాడు: "పోనివ్వండి—దీని కొక్క దానికి జవాబు చెప్పండి. మీ చెల్లెలి సుఖం, ఆనందం, చిరునవ్వు మీకు నిజంగా ఇష్టం లేకపోతే చెప్పేయండి, వెళ్ళిపోతాను."

మాధవరావు కూడా నిట్టూర్చాడు.

"నా చెల్లెలు హాయిగా, నిండుగా నవ్వుతూ ఉండడం నాకూ కావాలి,రాబర్ట్. కానీ, దానిని మించి నాకూ, నా వాళ్ళకూ, నా చుట్టూ జనాలకూ సంప్రదాయాలు కావాలి. చెల్లెల్నయినా వదులుకుంటాం కానీ సంప్రదాయాల్ని వదులుకుని, కుటుంబ గౌరవాన్ని మంట కలపలేం."

హతాశుడయిపోయాడు రాబర్ట్.

'భారతీయ సంప్రదాయమా! ఎందరిని హత్య చేస్తున్నావు నువ్వు!'

• • •

'పచెయ్...పచెయ్, సునీతా! నీ కిష్టమొచ్చిన దగ్గర కలిసి బతుకుదాం. నువెప్పుడూ రిపెంట్ అయ్యేలా నేను ప్రవర్తించను.'

సునీత మాట్లాడలేదు.

"నా మీదా నీకూ నమకం ఉందా, సునీతా?"

తడి కళ్ళెత్తి చూసింది సునీత. ఆమె గుండెలో అతని మీద పొర్లి పొంగే ప్రేమ — ఆ ప్రేమ వాహినిలో అనంతమైన నమ్మకం.

"ఐ బిలీవ్ యు, రాబర్ట్!" వెక్కి వెక్కి ఏడ్చింది సునీత.

ఇంతగా ప్రేమించే వ్యక్తికి తనని అప్పగించడానికి తన వాళ్ళంతా ఇష్టపడడం లేదు. వాళ్ళంతా తనను ప్రేమించే వాళ్ళే. కానీ ఆ ప్రేమలో వాళ్ళ పరువు, ప్రతిష్ఠ పోతుందనే బెంగపాళ్ళే జాస్తి. తనను రక్షించాలనే తాపత్రయంలో వాళ్ళకు తెలిసో, తెలియకుండానో వాళ్ళ ప్రేమతో తనని హింసిస్తున్నారు.

"ప్లీజ్! ప్లీజ్! సునీతా, ఏడవా వద్దు. నేను చూడలేను. నీకు ఏదీ ఇష్టం అయితే అదీ చెయి."

"రాబర్ట్! రాబర్ట్! ఐ లవ్ యు రాబర్ట్!"

"ఐ నో దట్, డియర్."

"కానీ, కానీ, రాబర్ట్! నేను నీతో రాలేను. నా వాళ్ళను నేను వదిలి రాగలనుగానీ, నేను చేసే ఈ పని నా కుటుంబాన్ని వదలదు— వాళ్ళ జీవితాల్ని శపించే సాహసం నాకు లేదు."

దైన్యంగా, దృఢంగా చెపుతున్న స్నేహితురాలివైపు కన్నార్పకుండా చూస్తున్నాడు రాబర్ట్.

ఆమె గుండెలో తన ఎడల ఉన్న ప్రేమ అతనికి అర్థమవుతోంది. తనతో జీవితాన్ని పంచుకోవాలనే ఆమె కోరిక అతని కర్థమవుతోంది. కానీ, కానీ ఎందుకు కాదంటోంది సునీత? తన సుఖాన్ని తానే ఎందుకు సమాధి చేసుకుంటోంది?

దానికి ఒక్కటే కారణం — సంప్రదాయం, ఆచారం—ఇవి రెండూ చేరి బ్రతుకుల్ని ఖూనీ చేస్తున్నాయి. తన కబంధ హస్తాల మధ్య బిగించి వాళ్ళ బ్రతుకుల్ని గిలగిల లాడిస్తున్నాయి.

అంటే ... అంటే ఇవి రెండూ జైలు గోడల లాంటివా? వాటినా తను ఇన్ని సంవత్సరాలు ఆరాధించింది! మగవాడి శీలానికి, ఆడవాని శీలానికి, మగవాడి బ్రతుక్కి, ఆడదాని బ్రతుక్కి ఇంత వ్యత్యాసాన్ని చూపిస్తున్న ఈ భారతీయ వ్యవస్థనా ఇన్నాళ్ళూ తను ఆరాధించింది!

"గుడ్ బై, రాబర్ట్!" లేచింది సునీత.

"గుడ్ బై, సునీతా. వాట్ వోన్లీ టు యు— గుడ్ బై టు ఇండియా ... గుడ్ బై టు యువర్ కల్చర్ ... గుడ్ బై."

*